విచారణకు హాజరైన పైలెట్

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి హెలికాప్టర్ ఘటనకు సంబంధించి విచారణకు పైలెట్ మంగళవారం నాడు హాజరయ్యారు. చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో ఆయన్ను రామగిరి సిఐ శ్రీధర్ విచారించారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనలో తిరుగు ప్రయాణంలో ఆయనను తీసుకెళ్లకుండా ఎందుకు వెళ్లారు అన్న అంశంపైన ఆయన్ను విచారించారు. అడిగిన ప్రశ్నలకు అనిల్ కుమార్ సంతప్తికరమైన సమాధానాలు ఇచ్చినట్టు సిఐ శ్రీధర్ తెలిపారు. విఐపిని తీసుకెళ్లకుండా హెలికాప్టర్‌ను ఎలా తీసుకెళ్లారని పోలీసులు విచారించినట్లు సమాచారం. జన సందోహం ఎక్కువగా ఉండటం వెనుక భాగంలో ఫ్లెక్సీస్ షీల్డ్ దెబ్బతిని ఉండడంతో విఐపిని తీసుకెళ్లలేకపోయినట్టు పైలెట్ సమాధానం ఇచ్చినట్టు తెలుస్తుంది. మీరు ఎలా వెళ్లారు అని పోలీసులు అడుగగా తాము ముందు భాగంలో సురక్షిత ప్రాంతంలో ఉండడంతో హెలికాప్టర్‌ను తీసుకెళ్లామని పైలెట్ సమాధానం చెప్పినట్లు తెలుస్తుంది. పైలెట్ ఇచ్చిన సమాధానానికి నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు నివేదిస్తామని విచారణ అనంతరం శ్రీధర్ తెలిపారు.

మహిళలపై పెరుగుతున్న హింస

- నియంత్రణ లేని మద్యం, సోషల్‌మీడియాతో ప్రమాదం
- ప్రభుత్వం స్పందించి నియంత్రణ చర్యలు చేపట్టాలి
- విద్యార్థిని తన్మయి నిందితులను కఠినంగా శిక్షించాలి
- ఐద్వా రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎస్‌బిఎన్ విద్యాసంస్థల కార్యదర్శి నిర్మల

ప్రజాశక్తి-అనంతపురం

ఇటీవల మహిళలు, యువతులపై జరుగుతున్న లైంగిక దాడులు, హత్యలు, హింసాత్మక ఘటనలు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయని పలువురు వక్తలు తెలియజేశారు. మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వాలు విస్తతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటర్ విద్యార్థినిని తన్మయిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తన్మయి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం స్థానిక ఎన్జీవో హోంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బిఎన్ విద్యాసంస్థల కార్యదర్శి నిర్మల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలపై హింస విపరీతంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో వచ్చిన మార్పు హింస పెరుగుదలకు కారణం అవుతోందన్నారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం సోషియల్ మీడియా ప్రభావం యువతపై తీవ్రంగా ఉందని తెలిపారు. ఈ ప్రభావం మంచి కంటే చెడు వైపు ఎక్కువగా నడిపిస్తూ ఉండడం ఆందోళన కలిగిస్తున్న అంశం అన్నారు. ఆర్ట్స్ కళాశాల అధ్యాపకురాలు బందా మాట్లాడుతూ దేశంలో ప్రతి మూడు నిమిషాలకు మహిళనూ ఒక హింస చోటు చేసుకుంటుందని నివేదికలు చెబుతున్నాయన్నారు. ఈ హింసల్లో తల్లిదండ్రులు పాత్ర కూడా ఉండటం ఆందోళన కలిగిస్తున్న అంశం అన్నారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలంటే యువతలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో స్త్రీ, పురుషుల మధ్య సమాన గౌరవం ఇచ్చిపుచ్చుకునే విధంగా తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా నాయకులు వీరు యాదవ్ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండటం పిల్లలపై కొంతవరకు నియంత్రణ ఉండేదని చెప్పారు. ఇప్పుడు పిల్లలపై పెద్దల నియంత్రణ కొరబడిందని తెలిపారు. దీంతో వారు చెడు మార్గం వైపు పయనించేందుకు అవకాశం ఏర్పడుతోందన్నారు. మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యుటిఎఫ్ నాయకులు సరళ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ లు అందుబాటులోకి వచ్చాక పిల్లల ఆలోచన విధానాల్లో మార్పులు వచ్చాయన్నారు. వాటి వాడకాన్ని నియంత్రించే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. జెవివి నాయకులు డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ మద్యం, మత్తు పదార్థాలు కూడా మహిళలపై హింస పెరగడానికి కారణమని పేర్కొన్నారు. వీటి నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు శ్యామల, నగర నాయకులు చంద్రిక, అశ్విని పాల్గొన్నారు.

బదిలీలతో భాషా పండితుల బేజారు..!

- రెండేళ్లకోసారి బలవంతపు బదిలీలు
- ఉద్యోగోన్నతుల్లోనూ అన్యాయం

ప్రజాశక్తి- బ్రహ్మసముద్రం

బదిలీల ప్రక్రియ భాషా ఉపాధ్యాయులను ఇబ్బందికి గురి చేస్తోంది. ఇప్పటికే రేషనలైజేషన్ పేరుతో అనేక ప్రాథమికోన్నత పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయులకు మంగళం పాడుతున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. విద్యార్థులు లేరన్న సాకుతో తెలుగు పాఠశాలలకు తెలుగు ఉపాధ్యాయుడి పోస్టును కేటాయించడం లేదు. ఇక భాషా పండితులకు ఎనిమిది సంవత్సరాల వరకు బదిలీలు ఉండరాదనే నిబంధన ఉన్నా బలవంతంగా బదిలీలు చేస్తూ ప్రతి సారీ వారిని పాఠశాలలు మారుస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా డీఈఓ పుల్‌లో 1300 మంది భాషా పండితులు ఉన్నారు. అనంతపురం జిల్లాలో 104 మంది ఉన్నారు. బ్రహ్మసముద్రం మండల వ్యాప్తంగా 36 భాషా పండితులు ఉండాలి. ప్రస్తుతం 32 మంది భాష ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో తెలుగు భాషా పండితులు 16, హిందీ భాషా పండితులు 7, ఆంగ్ల భాష ఉపాధ్యాయులు 9 మంది ఉన్నారు. ఇలా అన్ని మండలాల్లోనూ భాషా పండితులు విధులు నిర్వహిస్తున్నారు. నిబంధనల మేరకు భాషా పండిత ఉపాధ్యాయుడు కనీసం 8 సంవత్సరాలు ఒక పాఠశాలలో పనిచేసేందుకు అవకాశం ఉంటుంది. ఎనిమిది సంవత్సరాలు దాటిన తర్వాత తప్పనిసరిగా బదిలీ పొందాలి. డిఇఒ పూల్ భాషా పండితులు బదిలీలు జరిగిన ప్రతిసారి వారికి ఇష్టం లేకున్నా బలవంతపు బదిలీకి గురవుతున్నారు. గత ఆరు సంవత్సరాల్లో నాలుగు సార్లు భాషా పండితులు బదిలీలు అయ్యారు. ఈ బదిలీలతోపాటు అదనంగా విద్యా సంవత్సరం మధ్యలో కొన్ని పాఠశాలల్లో బోధన సిబ్బంది కొరత ఉండడంతో వేరే పాఠశాలలకు పని కేటాయింపు పేరుతో బదిలీ చేస్తున్నారు. విద్యా సంవత్సరం మధ్యలో అదనపు బదిలీలు కూడా ఇస్తుండడంతో భాషా పండితులు అన్ని విధాలా ఇబ్బంది పడుతున్నారు.

హైకోర్టు తీర్పునిచ్చినా..!

భాషా పండితుల ఉద్యోగోన్నతులకు సంబంధించి హైకోర్టులో కేసు వేయగా 2024 డిసెంబర్ 20న జస్టిస్ మన్మథ రావు సింగిల్ బెంచ్ ధర్మాసనం భాషా పండితులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. 2019 నుంచి భాషా పండితులకు ఇవ్వాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించి మూడు నెలల గడువులోపు ఉద్యోగోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అయితే ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేసింది. ఈ లోగా తీర్పును సవాల్ చేస్తూ కొందరు కోర్టులో కేసు వేయడంతో హైకోర్టు భాషా ఉపాధ్యాయులకు అనుకూలంగా ఇచ్చిన తీర్పు పైన స్టేటస్ కో ఇచ్చింది. దీంతో అర్హత ఉన్నా ఉద్యోగోన్నతులు లేక భాష ఉపాధ్యాయులు నష్టపోయారు.

ఉద్యోగోన్నతులకు ఎసరు..!

2019 నవంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భాషోపాధ్యాయుల(తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, తమిళం, కన్నడ, ఒరియా) ఉన్నతీకరణ జరిగింది. 2017లో ఇచ్చిన జీవో ఎంఎస్ 91ని పక్కనపెట్టి జీవో ఎంఎస్ 77ని అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ నిబంధనతో అర్హులైన భాషా పండితులు ఉద్యోగోన్నతి అవకాశాన్ని కోల్పోయారు. భాషా పండితులకు ఉన్న ఎల్‌పి క్యాడర్ లేకుండా పోయింది. ఎల్‌పి వ్యవస్థ లేక ఇటు ప్రమోషన్ రాక భాషా పండితులు ఏ ఉపాధ్యాయులో వారికే అర్థం కాని పరిస్థితి నెలకొంది. తక్కిన భాషా పండితులందరినీ డిఇఒ పూల్ భాషా పండితులుగా పరిగణించి వర్క్ అగైనెస్ట్ జీతాలతో విధులు కేటాయిస్తున్నారు.

ఉద్యోగోన్నతులు ఇవ్వాలి

2023లో కుందుర్పి మండలం శ్రీమజ్జనపల్లి నుంచి బదిలీ పై కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి ఎంపియుపిఎస్ పాఠశాలకు వచ్చాను. ప్రస్తుతం పని చేస్తున్న పాఠశాలకు తెలుగు ఉపాధ్యాయుడి పోస్ట్ లేకపోవడంతో ఇప్పుడు జరిగే బదిలీల్లో మళ్లీ నేను వేరొక పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. 2017 నుంచి ఇప్పటికీ 5 స్కూళ్లు మారాను. నేను 89 శాతం వైకల్యంతో కలిగి, ప్రిఫరెన్షియల్ కేటగిరిలో ఉన్న నన్ను 8 ఏళ్ళు ఒకచోట పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ ప్రతీ సంవత్సరం డీఈఓ పూల్ పేరుతో ప్రతీ ఏటా బదిలీ చేస్తూనే ఉన్నారు. జిల్లాలో 88 మంది తెలుగు పండితులు నాలాగే ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు ఉద్యోగోన్నతులు ఇచ్చి, శాశ్వత స్థానాల్లో నియమించేలా చర్యలు తీసుకోవాలి.

ఆది ఆంధ్ర తిప్పేస్వామి, తెలుగు భాష ఉపాధ్యాయులు.

తెలుగు ఉపాధ్యాయులను నియమించాలి

తెలుగు భాష అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతి పాఠశాలలోనూ తెలుగు ఉపాధ్యాయులను నియమించాలి. రేషనలైజేషన్ పేరుతో అనేక ప్రాథమికోన్నత పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయులకు మంగళం పాడుతున్న విధానం సరికాదు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు వైభవానికి కషి చేయాలి.

చిన్న వన్నప్ప, తెలుగు పాఠశాల సహాయకులు పిల్లలపల్లి.

తెలుగు పోస్టులు తగ్గించడం సరికాదు

ప్రస్తుతం జరుగుతున్న పాఠశాల ఉపాధ్యాయ బదిలీల్లో భాషా పండితులకు అన్యాయం జరుగుతోంది. పునర్ విభజన చేసిన, యూపీ పాఠశాలల్లో తెలుగు పోస్టులను తగ్గించడం సరికాదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంగ్లీష్ మీడియం మాత్రమే అంటూ ప్రభుత్వాలు చెబుతుండడం సరికాదు. ప్రభుత్వం ప్రతి పాఠశాలకు తెలుగుభాష ఉపాధ్యాయులను నియమించాలి. భాషా పండితులకు ఉద్యోగోన్నతులనూ కల్పించాలి.

గనేపాటి అశోక్ కుమార్. ఉపాధ్యాయుడు, పిల్లలపల్లి.

పెళ్లి చేసుకోవాలని అడిగితే

చంపేశాడు..!

- తన్మయి హత్య కేసు నిందితుడు నరేష్ అరెస్టు
- నిర్లక్ష్యం వహించారని సిఐ సస్పెన్షన్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ జగదీష్

ప్రజాశక్తి- అనంతపురం

ప్రేమించానని చెప్పిన వ్యక్తిని పెళ్లి చేసుకొమ్మని అడిగినందుకే యువతిని హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. జిల్లాలో సంచలనం రేపిన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడు నరేష్‌ను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం నాడు స్థానిక పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. అనంతపురం నగరం ఆరవ రోడ్డులో నివాసం ఉంటున్న నరేష్ టైల్స్ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు వివాహం అయ్యింది. పిల్లలు లేరు. టైల్స్ పనులు చేసే క్రమంలో మూడు నెలల క్రితం రామకష్ణ కాలనీకి చెందిన తన్మయితో పరిచయం అయ్యింది. ఈ పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఈ క్రమంలో పెళ్లి చేసుకుందామని తన్మయి నరేష్‌పై ఒత్తిడి పెంచింది. అప్పటికే వివాహం అయిన నరేష్ ఆమెను పెళ్లి చేసుకోవడానికి ఇష్టపడలేదు. తన్మయి పెళ్లి కోసం ఒత్తిడి చేయడంతో ఆమెను హతమార్చాలని పథకం వేశాడు. ఈ నెల 3వ తేదీన తన ద్విచక్రవాహనంపై తన్మయిని ఇంటి నుంచి బయటకు తీసుకెళ్లాడు. ఆ రోజు రాత్రి ఇద్దరి మధ్య పెళ్లి విషయంలో గొడవ జరిగింది. మరుసటి రోజు 4వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో కూడేరు మండలం గొట్కూరు గ్రామ పొలాల్లో నిర్జీవ ప్రదేశంలోకి ఇద్దరూ వెళ్లారు. అక్కడ మరోసారి గొడవ పడ్డారు. ఈ క్రమంలో నరేష్ రాయితో తన్మయి తలపై బలంగా కొట్టి చంపేశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు అందిన సమాచారం, సిసి పుటేజీల ఆధారంగా నిందితుడిని మంగళవారం అరెస్టు చేశారు.

సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ సస్పెన్షన్

తన్మయి అదృశ్యమైనప్పటి నుంచి హత్యకు గురయ్యే వరకు జరిగిన ఘటనలో పోలీసు సిబ్బంది నిర్లక్ష్యం కొంత వరకు ఉన్నట్టు జిల్లా పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి సిఐ రాజేంద్రనాథను సస్పెన్షన్ చేస్తున్నట్టు ఎస్పీ జగదీష్ తెలిపారు.

బిజెపికి కొమ్ముకాస్తున్న కూటమి

- విజయమ్మను దూరం పెట్టిన రోజునే జగన్ పతనం ఆరంభం
- కావాలనే తనపై వైసిపి తప్పుడు ఆరోపణలు
- ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న షర్మిల

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మతోన్మాద విధానాలతో పాలన సాగిస్తున్న బిజెపికి రాష్ట్రంలో వామపక్షాలు, కాంగ్రెస్ మినహా కూటమి, ప్రతిపక్ష పార్టీలన్నీ కొమ్ముకాస్తున్నాయని ఎపి పిసిసి అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆమె పుట్టపర్తికి విచ్చేశారు. సాయి ఆరామంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనయతుల్లా అధ్యక్షతన విస్తతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం షర్మిల విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలన్నా, విభజన హామీలు నెరవేరాలన్నా, విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ నిలబడాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. అధికార కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైసిపి బీజేపీతో అంటకాగుతూ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. అధికారంలోకి రాకముందు జగన్ కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని ప్రగల్భాలు పలికి, అధికారంలోకి రాగానే మోడీకి దాసోహం అయ్యారన్నారు. అధికారంలో ఉండగా తల్లి, చెల్లిని మరచిన వ్యక్తి జగన్ అన్నారు. విజయమ్మను దూరం పెట్టిన నాటి నుంచే జగన్ పతనం ప్రారంభం అయ్యిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, చంద్రబాబుకు తాను మద్దతు ఇస్తున్నానని వైసిపి నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. బిజెపికి కొమ్ము కాసే ఏ పార్టీకీ కాంగ్రెస్ మద్దతు ఇవ్వదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ కోసం మండుటెండలో 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చే విధంగా తాను సేవలు అందిస్తే అవన్నీ జగన్ మర్చిపోయాడన్నారు. వైసిపి నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలకు భయపడేది లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికలు అమలు చేసి ముందుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు కోటా సత్యం, జిల్లా పార్టీ ఇన్‌ఛార్జి, ఎఐసిసి సభ్యుడు గణేష్ యాదవ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కెటి.శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పస్తులుంటున్నా వేతనాలివ్వరా..?

తాగునీటి సరఫరా కార్మిక కుటుంబ సభ్యుల ఆవేదన - కలెక్టరేట్ వద్ద మండుటెండలో నిరసన

కలెక్టర్ కార్యాలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలుపుతున్న శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం

'ఎనిమిది నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. 45 నెలలుగా పిఎఫ్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబం అంతా పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వీటి కోసం రెండు నెలుగా సమ్మె చేస్తున్నా ఎవరూ మా గోడు పట్టించుకోవడం లేదు. వేతనాలు రాక పస్తులుంటున్నాం.. అయినా మీరు కనకరించరా..?' అంటూ శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనం, పిఎఫ్ బకాయిల చెల్లింపు కోరుతూ శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం కార్మికులు గత రెండు నెలలుగా సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా కార్మికులు తమ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం మధ్యాహ్నం సిఐటియు ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఎర్రటిఎండలో పిల్లలతో కలిసి మహిళలు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. 8 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే ఎలా తాము కుటుంబాన్ని పోషించుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో సుమారు 600 మంది కార్మికులు పని చేస్తున్నారని చెప్పారు. వెయ్యి గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్న వీరికి ఎనిమిది నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. 45 నెలల పిఎఫ్ బకాయిలు ఉన్నాయన్నారు. వేతనాలు రాక కుటుంబ పోషణ భారం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సరఫరా యూనియన్ కార్యదర్శి రాము మాట్లాడుతూ బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లింపుల కోసం ఏప్రిల్ 5వ తేదీ నుంచి సమ్మెలో ఉన్నామన్నారు. సమస్యను కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాగునీటి సరఫరా యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి, సిఐటియు అధ్యక్షురాలు నాగమణి, నాయకులు రామాంజనేయులు, వన్నూరుస్వామి, నాగరాజు, రామాంజనేయులు, అశోక్, ప్రకాష్, శివ కుమార్, రమేష్, నరేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కిడ్నీ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, కిడ్నీ బాధితులు

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్‌కు ప్రత్యేకంగా జనరేటర్ ఏర్పాటు చేయడంతోపాటు కిడ్నీ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదుట కిడ్నీ బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి రెండేళ్లు పూర్తయిందన్నారు. అయితే డయాలసిస్ సెంటర్‌లో జనరేటర్ లేని కారణంగా కరెంటు పోయినపుడు డయాలసిస్ చేయించుకుంటున్న రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసిన సంస్థ వారే జనరేటర్‌ను బిగించాలని నిబంధనలో ఉన్నా పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రస్తుతం మూడు షిఫ్టులుగా డయాలసిస్ చేస్తున్నారని, వాటిని పెంచితే అదనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న కొత్త రోగులు కూడా డయాలసిస్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అంతేగాకుండా బెర్తులు తక్కువగా ఉన్నాయని వాటి సంఖ్య పెంచితే రిజిస్ట్రేషన్ చేయించుకున్న కిడ్నీ వ్యాధి బాధితులు ఇతర ప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుందన్నారు. జిల్లా వైద్య ఉన్నతాధికారులు వెంటనే స్పందించి డయాలసిస్ కేంద్రంలో షిఫ్టులు, బెర్తులు, టెక్నీషియన్లను, ఆక్సిజన్ ఇతర వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు సురేంద్రబాబు, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు జ్యోతి, లక్ష్మీబాయి, జయమ్మ, సుగుణ, ఉల్లిగడ్డ తిమ్మప్ప, బాషా, శాఖా కార్యదర్శులు ఈరన్న, ఓబులేసు, మస్తాన్, రామయ్య, లక్ష్మి, సరస్వతి, డయాలసిస్ రోగులు, బంధువులు పాల్గొన్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎడిఎలు, ఎఒల బదిలీ

ప్రజాశక్తి-అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వ్యవసాయ శాఖ డివిజన్ సహాయ సంచాలకులను బదిలీ చేస్తూ వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం వ్యవసాయ డివిజన్ ఎడిఎ ఎం.రవిని తాడిపత్రి వ్యవసాయ డివిజన్‌కు బదిలీ చేశారు. అక్కడ ఉన్న ఎడిఎ ఎం.చెంగల్‌రాయుడును కర్నూలు జిల్లా ఆలూరు ఎడిఎగా బదిలీ అయ్యారు. ఉరవకొండ వ్యవసాయ డివిజన్ ఎడిఎ పద్మజను రాయదుర్గం వ్యవసాయ డివిజన్, రాయదుర్గం ఎడిఎ లక్ష్మనాయక్‌ను ధర్మవరం, ధర్మవరం ఎడిఎ కృష్ణయ్యను హిందూపురం, అక్కడ ఉన్న ఎడిఎ అల్తాఫ్ అలీఖాన్‌ను అనంతపురం వ్యవసాయ డివిజన్‌కు బదిలీ చేశారు.

అదేవిధంగా సత్యసాయి జిల్లా డిఆర్‌సి ఎడిఎగా ఉన్న సనావుల్లాను కదిరి, కదిరి ఎడిఎ సత్యనారాయణను ఉరవకొండకు బదిలీ చేశారు. మడకశిర ఎడిఎ కృష్ణమీనన్‌ను పెనుగొండ వ్యవసాయ డివిజన్ ఎడిఎగా బదిలీ చేశారు.

ఇకపోతే మండల వ్యవసాయ అధికారులను కూడా బదిలీ చేశారు. అనంతపురం మండల ఎఒ జె.శశికళను జెడిఎ కార్యాలయానికి, అక్కడ ఉన్న వెంకటకుమార్‌ను అనంతపురం మండలానికి బదిలీ చేశారు. ఆత్మకూరు ఎఒ శేషాంద్రిని కర్నూలు జిల్లా కౌతాళంకు, ఉరవకొండ ఏవో జి.శుభాకర్‌ను కూడేరు, ఉరవకొండకు యల్లనూరు ఎఒ బి.రామకృష్ణుడును బదిలీ చేశారు. రాప్తాడు మండల వ్యవసాయ అధికారిగా అన్నమయ్య జిల్లా నుంచి కృష్ణచైతన్యను బదిలీ చేశారు.

మతాశిశు మరణాల నివారణే ధ్యేయం : డిఎంహెచ్ఒ

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ ఇబి దేవి

ప్రజాశక్తి-అనంతపురం

మాతా శిశు మరణాలను నివారించడమే తమ ధ్యేయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఇబి దేవి అన్నారు. మంగళవారం అనంతపురంలోని డిఎంహెచ్ఒ కార్యాలయంలో మాతా, శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గతనెలలో జరిగిన రెండు మాతా, ఆరు శిశుమరణాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ చాలా సమావేశాల్లో మాతాశిశు మరణాలు జరగకుండా వైద్యశాఖతోపాటు అన్ని అనుబంధ శాఖల సహకారంతో నివారించాలని ఆదేశిస్తున్నప్పటికీ మాతా శిశు మరణాలు కొనసాగడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా వైద్య సిబ్బంది మాతాశిశు మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్, గైనకాలజిస్ట్ ఎస్.నిషార్‌బేగం, డాక్టర్ నవీన్, డాక్టర్ శంకర్‌నాయక్, పిహెచ్‌సి యుపిఎస్‌సి స్టాఫ్ డిఐఒ స్టాఫ్ డిఎస్‌వి రాజు, ప్రమీల, ఎస్టర్, సిహెచ్ఒలు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మహిళల నిరసన

అనంతపురం : అమరావతి రాజధాని, మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పిలుపుమేరకు కూటమి నాయకులు, ప్రజాసంఘాల నేతలు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని క్లాక్‌టవర్ నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకూ నిరసన సాగింది. ఈ సందర్భంగా సాక్షి యాజమాన్యం, కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు సంగా తేజస్విని వాల్మీకి, స్వప్న, వడ్డే భవాని, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న టిడిపి మహిళలు, నాయకులు

కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలి : సిఐటియు

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మల్లేష్, వి.నిర్మల డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టే సమ్మెకు సంబంధించిన నోటీసును మంగళవారం ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కమిషనర్ బి.జబ్బార్‌మియాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఆప్కాస్ రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన సంస్కారానికి రూ.20వేలు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఇంజనీరింగ్ విభాగం యూనియన్) అధ్యక్షుడు ఎస్.రాజా, కార్యదర్శి రవిశంకర్, ఉపాధ్యక్షుడు ఎస్ఎ.మురళి, కోశాధికారి నక్క శేఖర్, శ్రీనివాసులు, పారిశుధ్య కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కె.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండలంలోని కొర్రపాడు బాలిక గురుకుల పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేయనున్న జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచించారు. ఈమేరకు మంగళవారం కొర్రపాడు బాలికల గురుకుల పాఠశాలలో మండల అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో వివిధ కంపెనీలు, ఐటి సంస్థలు పెట్టుబడులతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే దాదాపు 50పైగా వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొని వారికి అవసరమైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారన్నారు. కావున 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బి.టెక్, పీజీ పూర్తి చేసిన నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతిఒక్కరికీ యోగా అవసరం

కళ్యాణదుర్గంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ హర్షలత

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

ప్రస్తుతం ఒత్తిడి ప్రపంచం నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ యోగా చాలా అవసరమని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హర్షలత సూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉద్యోగులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా నవీన జీవన విధానంలో ప్రతి ఒక్కరిలో చాలా ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. కావున రోజూ యోగా సాధన చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జయరామప్ప, ఎన్ఎస్ఎస్ అధికారులు కొనంకి శ్రీధర్, రవిశంకర్, అధ్యాపకులు శైలజారాణి, జ్యోష్ణ, సూర్యనాగిరెడ్డి, చాముండేశ్వరమ్మ, శశికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : జాతీయ యోగాంధ్ర దినోత్సవంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, ఇన్‌ఛార్జి ఎపిఒ, ఇసి సత్యమూర్తి, ఎపిఎం ముత్యాలప్ప, పంచాయతీ కార్యదర్శి సలీంబాషా, టెక్నికల్ అసిస్టెంట్ జయరాం, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి మేట్లు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు

పొగాకు ఉత్పత్తులను వాడటం వల్ల ఆరోగ్యానికి హానికరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పొగాకు నియంత్రణ అధికారి నారాయణస్వామి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిగరెట్, ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. అనంతరం పొగాకు వినియోగానికి దూరంగా ఉంటామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పొగాకు నియంత్రణ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ నారాయణస్వామి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హేమంత్‌కుమార్, జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ బి.శ్రీరాములు, ఎస్ఐ లక్ష్మణరావు, పోలీస్ సిబ్బంది, జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మహిళల ధర్నా

అనంతపురం : ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్యకు కారకుడిని కఠినంగా శిక్షించాలని వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్లు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దారుణాలు అధికమయ్యాయన్నారు. వెంటనే తన్మయిని హత్య చేసిన నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా నేతలు కృష్ణవేణి, భారతి, జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ కార్యదర్శులకు సన్మానం

ఉరవకొండ : విడపనకల్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉద్యోగోన్నతిపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులు ఎ.మహబూబ్‌బాషా, రమ్యను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ షకీలాబేగం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్, ఇఒఆర్‌డి సత్యబాబు, వైసిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, సర్పంచులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీపై అవగాహన

రాయదుర్గం రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కొండన్న ఆధ్వర్యంలో మంగళవారం ఫిజియోథెరపీపై సచివాలయ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హైదరాబాదు నిజాం ఇన్‌స్టిట్యూట్ ఫిజియోథెరపీ వైద్యులు రమేష్, సంతోష్ కలిసి నిత్య జీవితంలో ఎదురయ్యే మోకాళ్ల నొప్పులు, మెడ, తలనొప్పి వంటి వాటికి ఫిజియోథెరపీ కిట్ ద్వారా ఉపశమనం పొందే విధానాన్ని వివరించారు.

'కార్పొరేట్' నుంచి తల్లిదండ్రులను రక్షించాలి

'శ్రీచైతన్య' విద్యాసంస్థలను సీజ్ చేయాలి-ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి తల్లిదండ్రులను రక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంతకల్లు శ్రీచైతన్య పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లులో మూడు బ్రాంచ్‌లకు టెక్నో, సి బ్రాంచ్ అనుమతి లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి రూ.లక్షల ఫీజులు వసూలు చేస్తూ తల్లితండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యాసంస్థలు పుస్తకాలను అమ్మకుండా ఆన్‌లైన్ ద్వారా జొమాటో, స్విగ్గీ రూపంలో ఇంటికి శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాల పుస్తకాలను పంపుతున్నారన్నారు. అనుమతులు లేకుండా రెండు మూడు బ్రాంచ్‌లకు అనుమతులు తెచ్చుకుని విచ్చలవిడిగా నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విచ్చలవిడిగా సిబిఎస్‌సి ఇంటర్నేషనల్ పేరుతో రూ.2 నుంచి రూ.3లక్షల వరకూ ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ ఉన్నతాధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కిషోర్, జాకీర్, చందు, సాయి, గణేష్, సమీర్, జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని గాలికొదిలేసిన ప్రభుత్వం

ఆర్డీటీని రక్షించాల్సిందే.. : మాజీ ఎంపి రంగయ్య

పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్యకు స్వాగతం పలుకుతున్న మహిళలు

ప్రజాశక్తి-కుందుర్పి

బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని మాజీ ఎంపి తలారి రంగయ్య విమర్శించారు. ఆర్డీటీని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన పాదయాత్ర 7వరోజు మండలంలోని మందలపల్లి, కరిగానపల్లి, తెనగల్లు, ఎనుములదొడ్డి మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లా వరప్రధాయినిగా ఉన్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సిఆర్ఎ రెన్యూవల్ చేయడంలో నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సిఆర్ఎ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ తిప్పస్వామి, ఎంపిపి కమలానాగరాజు, వెన్నపూస రవీంద్రారెడ్డి, మండల కన్వీనర్ హనుమంతురాయుడు, మండల ఉపాధ్యక్షులు భీమప్ప, సర్పంచులు హసీనాబీ అతావుల్లా, వరలక్ష్మి వెంకటేశులు, గంగాధర్, జగన్, మహదేవమ్మ తనయుడు విజయకుమార్, ఎఆర్ వన్నూర్‌రెడ్డి, తాలూకా విభాగం అధ్యక్షులు శ్రీనివాసులు, మల్రిస్వామి, బాబు, తిప్పేస్వామి, నాగలక్ష్మి, మాజీ రాష్ట్ర డైరెక్టర్ పాలక్షి, కెపి గోపాల్, మండల మాజీ కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మార్కెట్ మాజీ డైరెక్టర్ లింగప్ప, లింగారెడ్డి, నరసింహులు, ఆనంద్, బొమ్మలింగ, తిప్పారెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకుల్లో 'గ్లోబల్' ఆణిముత్యాలు

ర్యాంకులు సాధించిన గ్లోబల్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

ఎపి ఎప్‌సెట్‌లో గ్లోబల్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన షేక్ ముస్కాన్ 486 ర్యాంకుతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఇదేక్రమంలో బోటు మెర్సీ గ్లాండీ 991, సాకే లిఖిత 1403, తుమ్మల ముంతాజ్ మొహమ్మద్ 1551, మరువపల్లి కీర్తన 1880, ప్రీతి 2851, షమిత సైరిల్ 3190, సుస్మిత 4611, షేక్ ముస్కాన్ 5018, పులసాని శివభార్గవి 6982, దూదేకుల బద్రున్నీసా 7845 సత్తాచాటారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు ప్రతాపరెడ్డి, మహేష్, బాషా, ప్రిన్సిపల్ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామీణస్థాయి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన గ్లోబల్ విద్యార్థులు ఉన్నారన్నారు. తమపై విశ్వాసం ఉంచి గ్లోబల్ విద్యాసంస్థలో తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. విద్యాసంస్థ బ్రాండ్ ముఖ్యం కాదని.. బ్రాండెడ్ ఫ్యాకల్టీ ముఖ్యమని గుర్తించి గ్లోబల్ యాజమాన్యం ముందుకు సాగుతూ అద్భుతమైన ఫలితాలను రెండవ సంవత్సరంలోనే సాధించిందన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలను తల్లిదండ్రులను గ్లోబల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో గ్లోబల్ యాజమాన్యం, అకడమిక్ డీన్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ నిర్మల, అధ్యాపక బృందం సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్.జగన్, భారతి క్షమాపణలు చెప్పాలి

అనంతపురం : అమరావతి మహిళల శీలహననం చేయించినందుకు వైసిపి అధినేత వైఎస్ జగన్, ఆయన సతీమణి, సాక్షి ఛైర్మన్ భారతి వెంటనే రాష్ట్రంలోని మహిళలకు క్షమాపణ చెప్పాలని అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జెఎల్ మురళీధర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సాక్షి మీడియా, పత్రికలో రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచారం చేయించడంతోపాటు ఆ ప్రాంత మహిళలను వేశ్యలుగా చిత్రీకరించడం బాధాకరమన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు చేసిన కుంభకోణాల నుంచి ప్రజాదృష్టిని మళ్లించేందుకే జగన్ ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో సంస్కారహీనులు, కిరాయి బ్యాచ్ మహిళలను కించపరుస్తూ అత్యంత నీచమైన వ్యాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే సాక్షి డిబేట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు

గుమ్మగట్ట : మండల కేంద్రంలోని సచివాయలంతోపాటు 75 వీరాపురం సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలో జూన్ 10 నుంచి 13వ తేదీ వరకూ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రక్తదానంపై ప్రచారం చేస్తున్న జెవివి నాయకులు

రక్తదానంపై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-రాయదుర్గం

సాధారణంగా ఎన్నికల్లో ఓట్ల కోసం రాజకీయ నాయకులు ఇళ్లిళ్లూ తిరిగి ఓటేయమని అభ్యర్థిస్తూ కనిపించడం ఆనవాయితీ. అయితే రక్తదానం చేయమని జెవివి నాయకులు రాయదుర్గంలో ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించడం ప్రత్యేకంగా కనిపించింది. ఈ సందర్భంగా జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెంచే లక్ష్మీనారాయణ, రాయదుర్గం శాఖ అధ్యక్షులు ఎంజి వీరన్న మాట్లాడుతూ ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఈనెల 12న రాయదుర్గంలోని సమైక్యాంధ్ర భవన్‌లో జెవివి ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువత పెద్దఎత్తున తరలివచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. కావున అపోహలు వీడి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడూరు సిద్దేశ్, కెబి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు ఎంపిడిఒగా కరుణసాగర్

యల్లనూరు : మండల నూతన ఎంపిడిఒగా కరుణసాగర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చిలమత్తూరు ఎంపిడిఒ పని చేస్తున్న కరుణసాగర్ బదిలీపై యల్లనూరుకు వచ్చి బాధ్యతలు చేపట్టారు.

బాల్య వివాహాలపై అవగాహన

బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-గుంతకల్లు

బాలికల భవిష్యత్తుకు కిశోర వికాసం శిక్షణ తరగతులలో భాగంగా స్థానిక సత్యనారాయణపేట, మారుతీనగర్ అంగన్వాడీ కేంద్రాల్లో కిషోర్ బాలికలు, తల్లులకు మంగళవారం బాల్యవివాహాల నిర్మూలన, బాలల రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపియు ప్రొటెక్షన్ అధికారిని వెంకటేశ్వరి, అంగన్వాడీ సూపర్వైజర్లు శ్రీదేవి, పుష్పావతి మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్లలోపు బాలురకు పెళ్లి చేయకూడదన్నారు. అంతలోపు వివాహాలు చేయడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాణిక్యమ్మ, మహిళా పోలీస్ భారతి, ఎఎన్ఎం భారతి, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, మారుతీప్రసన్న, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

శింగనమల మండలంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

నార్పల : మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట-3 అంగన్వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ సునామిని ఆధ్వర్యంలో మంగళవారం కిషోర వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపు ముగిసింది. ఇందులో భాగంగా ఐసిపిఎస్ కౌన్సిలర్ సంధ్య, సూపర్‌వైజర్ సునామిని బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరించారు. అనంతరం మనవహారంగా ఏర్పడి కిశోర బాలికలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్కే చాంద్ ఉస్మాని, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, నాగమణి, శ్రీదేవి, కిషోర్ బాలికలు, సహాయకులు శ్యామల, గుల్జార్బాను, హేమీమా, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల పరిధిలోని సోదనపల్లి, బండమీదపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్‌వైజర్ పి.ఉమాదేవి ఆధ్వర్యంలో కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు టి.రత్నమ్మ, టి.నాగేశ్వరమ్మ, సరోజమ్మ, శ్రీదేవి, బి.సరస్వతి, సహాయకులు రామాంజనేయమ్మ, కిషోర్ బాలికలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : కిశోర వికాసంతో బాలికలకు బంగారు భవిష్యత్తు పొందవచ్చని మహిళా పోలీస్ అపర్ణ అన్నారు. మండల పరిధిలోని నింబగల్లు గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్ అపర్ణ ఆధ్వర్యంలో మంగళవారం కిషోర వికాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శారీరక వ్యాయామం, క్రీడల ప్రాముఖ్యతపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ రామాంజునమ్మ, ఈశ్వరీబాయి, శ్రీదేవి, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతికుమార్ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలు, మహిళలకు మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లవి, హరినాథ్‌రెడ్డి, అంగన్వాడీలు జడమ్మ, సులోచన, త్రివేణి, కవిత, మంగమ్మ, ఆశావర్కర్లు లక్ష్మీదేవి, వరలక్ష్మి, కిషోర బాలికలు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : బాలికల చైతన్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో కిశోర వికాసం వికాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్.1 ఇన్‌ఛార్జి అంకే ఓబులేష్, పంచాయతీ కార్యదర్శి అనిత, జిఎంఎస్‌కె వినోదమ్మ, ఎఎన్ఎం నిర్మల, ఎంఎల్‌హెచ్‌పి సలీమా, అంగన్వాడీలు పెన్నమ్మ, అంజనమ్మ, గుణమ్మ, శాంత కుమారి, ఆయాలు చౌడమ్మ, శ్యామల, సుధ, కిషోర బాలికలు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు

ఉరవకొండ : గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారిని పావని సూచించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి పావని ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు మంగళవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ,హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎఎన్ఎంలు, స్టాఫ్‌నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై అకృత్యాలను అరికట్టాలి

అనంతపురం : రాష్ట్రంలో జరుగుతున్న మహిళల హత్యలు, ఆకృత్యాలపై కమిటీ వేసి విచారణ చేపట్టాలని మాజీమంత్రి, వైసిపి శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జర్నలిస్టును అరెస్టు చేయడంలో చూపిన శ్రద్ధ హంతకులను అరెస్టు చేయడంలో ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. భారతిపై తెలంగాణ ఎంపి రేణుకాచౌదరి వ్యాఖ్యలు సరికాదన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. టివి ఛానల్‌లో డిబేట్ చర్చలు జరిగితే భారతికి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఆమె ప్రత్యక్షంగా ఎన్నడూ రాజకీయాల్లో పాల్గొనలేదని సూచించారు. పోలీసులు టిడిపి ప్రజాప్రతినిధుల కింద పని చేస్తున్నారని, ప్రతిష్టకు భంగం కలవకుండా చూసుకోవాలని హితువు పలికారు.

శాస్త్రీయ విజ్ఞానంతో సమాజాభివృద్ధి : జెవివి

పోస్టర్లను విడుదల చేస్తున్న జెవివి నాయకులు

గుత్తి : ప్రతి ఒక్కరూ శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎం.రంగన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మంగళవారం జెవివి సభ్యత్వ నమోదు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాల నమ్మరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు పి.వెంకటరామిరెడ్డి, నాయకులు శ్రీధర్ గౌడ్, దేశాయి నాగరాజు, సీతానంద, శివ, కళాకారుడు రామదాసు, తిమ్మారెడ్డి, వెంకప్ప, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే యువతకు 'ఉపాధి'

విలేకరులతో మాట్లాడుతున్న తెలుగు యువత నాయకులు కిరణ్

బుక్కరాయసముద్రం : పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని తెలుగు యువత నాయకులు కిరణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు బుధవారం మండలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి చెందేందుకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

శ్రీచైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్

కళ్యాణదుర్గం రూరల్ : విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న శ్రీచైతన్య పాఠశాలలను సీజ్ చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతురాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీచైతన్య పాఠశాలల యాజమాన్యం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ ముందస్తు ప్రచారాలు నిర్వహిస్తూ దోచుకుంటున్నాయన్నారు. అనుమతి లేకపోయినా తల్లితండ్రులకు టెక్నో, సి బ్యాచ్, ఐపీఎల్, ఎంపిఎల్, సీబీఎస్‌ఈ అని మాయ మాటలు చెబుతూ తప్పుడు చేస్తున్నారన్నారు. వెంటనే శ్రీచైతన్య పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి పవన్, ఉపాధ్యక్షులు మురళీ, పండు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అఖిల్, రఘు, కార్యదర్శులు మోహన్, జగదీష్, రమేష్, మనీ, గోపీ, నాయకులు మను, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు

సాగుపై అవగాహన

మాట్లాడుతున్న వక్తలు

నార్పల : వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నడిమిదొడ్డి గ్రామంలో రైతులకు సాగుపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి చెన్నవీరస్వామి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖకు సంబంధించిన పథకాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా భూసార పరీక్షల ఫలితాలు, రాయితీ విత్తన పంపిణీ, రాయితీ వ్యవసాయ యాంత్రీకరణ, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాలపై క్షుణ్ణంగా వివరించారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ఎం.జహ్నావి కంది, వేరుశెనగ పంటలను ఆశించే చీడపీడలు, వాటి సస్యరక్షణ, నీటి యాజమాన్యంపై వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధరాంపురం పశు పరిశోధన స్థానం హెచ్.శ్రీనివాసనాయక్, డాక్టర్ ఎం.జహ్నావి, హెచ్.శ్రీనివాసనాయక్, ఎస్ఎంఎస్ శశికళ, తిప్పమ్మ, హిమబిందు, గ్రామ వ్యవసాయ అధికారి రాజశేఖర్, నాయనపల్లి రైతు సేవాకేంద్రం సరస్వతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

13న వాహనాల వేలం

తాడిపత్రి : తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను ఈనెల 13న టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలం వేయనున్నట్లు సిఐ సాయిప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు నిర్దేశించిన రుసుం రూ.3వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

సబ్సిడీ వేరుశనగ కాయలు పంపిణీ

బ్రహ్మసముద్రం : మండల పరిధిలోని పాలవెంకటాపురం గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద మంగళవారం ప్రభుత్వం రాయితీపై మంజూరు చేసిన విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల నాయకులు పాలబండ్ల సురేంద్ర మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే సబ్సిడీపై వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, రాయల తిమ్మన్న, బిజెపి నాయకులు ఆంజనేయులు, ఆయకట్టు ఉప సర్పంచు నరసయ్యగౌడ్, పాలబండ్ల లోకేష్, ప్రకాష్ ఆచారి, మాజీ ఎంపిటిసి హనుమంతు, అమరా ధనుంజయ, శివన్న, శివయాదవ్, ఆంజనేయులు, రేషన్ డీలర్ పొన్నం నవీన్, అమర లింగారెడ్డి, మామడురు బడప్ప, రామన్న, ఈరన్న, ఉమాపతి, నరసింహారెడ్డి, సన్నలింగప్ప, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ అల్తాఫ్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పట్టపగలు నగదు చోరీ

నార్పల : మండల కేంద్రంలోని సుల్తాన్‌పేటలో నివాసం ఉంటున్న వేరుశనగ వ్యాపారం చేసే అట్టే నాగరాజు ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. సుమారు రూ.10లక్షల నగదు చోరీకి గురైనట్లు భాధితుడు నాగరాజు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ సాగర్ చోరీ జరిగిన ప్రాంతానికి చేరుకుని పలుకోణాల్లో విచారణ చేపట్టారు క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరించారు. డాగ్‌స్క్వాడ్‌తో పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిఐ కౌలుట్లయ్య చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.